జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



4 లో..

ఉత్సాహభరిత ఓటింగ్...

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం

- కోదాడ 14వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

- సంక్షేమ పథకాలే మా గెలుపు గుర్రాలు..

'సన్న బియ్యం' పథకం రాష్ట్రంలో గేమ్ ఛేంజర్ వచ్చే 8 ఏళ్లు మనదే పాలన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన:

కార్యకర్తల్లో నూతనోత్సాహం

ప్రతి వార్డును సందర్శించి అభ్యర్థులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే



2 లో..



5 లో..

## సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి )

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ



మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో 132 బూత్ లో వారు ఓటు వేశారు.

# ప్రజాపాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు

- నల్లగొండను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా
- ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్
- 24 గంటలు తాగునీరు అందిస్తా
- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్గొండలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి

2 లో..





8

## జిల్లాలో మున్సిపల్ పోలింగ్ ప్రశాంతం

# ప్రజాపాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు

**నల్లగొండను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా**

**ప్రతి డివిజన్ లో ప్రజా దర్బార్**

**24 గంటలు తాగునీరు అందిస్తా**

**రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి**

**నల్లగొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని 33వ డివిజన్ మీర్ బాగ్ కాలనీ నల్లగొండ పబ్లిక్ స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పేదల సంక్షేమం గురించి పట్టించుకోలేదని విమర్శించారు.గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న వ్యక్తి ఎంజి యూనివర్సిటీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన భవనాలకు 200 కోట్లు కేటాయించడంతో పాటు, ఇటీవల నూతనంగా ఫార్మసీ కోర్సులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని స్పష్టం చేశారు.నల్లగొండలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. పేదలకు ఏ సమస్య వచ్చినా వారికి ఎల్లవేళలా అండగా ఉంటారని, నేను బతికున్నంత కాలం పేద ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానని పేర్కొన్నారు.మేయర్ ఎన్నిక పూర్తి అయిన తర్వాత ప్రతి డివిజన్లో ప్రజా దర్బారు నిర్వహించి కార్పొరేటర్ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 100 ఎకరాల భూమిని సేకరించి దేవరకొండ రోడ్ లో 4000, నార్కట్పల్లి రోడ్ లో 4,000 ఇందిరమ్మ ఇండ్లను 75 గజాలలో కట్టించి పేదలకు అందజేస్తామని తెలిపారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు పేదోళ్లకు సంబంధించిన ఎన్నికలని తెలిపారు.ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అన్ని డివిజన్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలిస్తే ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవన్నారు.త్వరలోనే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, అంగన్వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలను మోడల్ కాలేజీ గా మారుస్తామని తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో 600 కోట్ల పనులకు సంబంధించి టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు.తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాలనీలో ఉన్న ప్రతి పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రూ.10 కోట్లతో అధునాతన షాదీ ఖానా నిర్మిస్తామని అన్నారు.పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు వచ్చే విధంగా 12 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని తెలిపారు. దీంతో త్వరలో అన్ని కాలనీలకు 24 గంటల తాగనీరు అందుతుందని అన్నారు.

**కార్పోరేషన్ లలో కాంగ్రెస్ పార్టీదే విజయం...మంత్రి కోమటిరెడ్డి**

రాష్ట్రంలో జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తామని ఈ సందర్భంగా మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో అన్నింటిలో గెలుపొందుతామని, 116 మున్సిపాలిటీలలో 110 స్థానాలలో విజయం సాధిస్తామని తెలిపారు. ఐదేళ్ల మన భవిష్యత్తు నిర్ణయించేది ఓటేనని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అర్బన్ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గుతుందని, 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 33 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి రేగట్టే అండాలు లింగస్వామి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం

**- కోదాడ 14వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**- సంక్షేమ పథకాలే మా గెలుపు గుర్రాలు..**

**'సన్న బియ్యం' పథకం రాష్ట్రంలో గేమ్ ఛేంజర్**

**వచ్చే 8 ఏళ్లు మనదే పాలన**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన:**

**కార్యకర్తల్లో నూతనోత్సాహం**

**ప్రతి వార్డును సందర్శించి అభ్యర్థులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే**

**కోదాడ రూరల్ , ఫిబ్రవరి 11 ( ప్రజాజ్యోతి )**



మున్సిపల్ ఎన్నికల వేళ కోదాడ పట్టణంలో రాజకీయ ఉత్సాహం ఉట్టిపడింది. బుధవారం జరిగిన పోలింగ్‌లో రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్



రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని 14వ వార్డు, 34వ పోలింగ్ బూత్‌కు చేరుకున్న మంత్రి దంపతులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఓటు వేసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అభివృద్ధి మరియు సంక్షేమం కోసం కాంగ్రెస్ వైపు నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధిపై విపక్షాలకు చురకలు:

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే ప్రచారమే ఎక్కువగా ఉండేదని మంత్రి విమర్శించారు. "ప్రజలు ఇప్పుడు వాస్తవాలను గ్రహించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనే 100 పడకల హాస్పిటల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బస్టాండ్ ఆధునికీకరణ వంటి పనులు సాకారం అవుతున్నాయి. వచ్చే ఎనిమిదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుంది, అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సన్న బియ్యం" పథకం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గేమ్ చేంజర్‌గా మారిందని, ఈ పథకం ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని వివరించారు.పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోవడానికి ఏమీ లేదని మంత్రి విమర్శించారు.మా రెండేళ్ల పరిపాలనలోనే ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారు. వచ్చే ఎనిమిదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుంది" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మనసులు గెలుచుకున్నాయని, అందుకే ప్రజలు ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉంచుతున్నారని మంత్రి తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును మరోసారి రాష్ట్రవ్యాప్తంగా స్పష్టంగా చూపిస్తున్నాయి అన్నారు.

## కార్యకర్తలే పార్టీ బలం:

పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తలతో ముచ్చటిస్తూ, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడిగి తెలుసుకున్నారు. "ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేస్తున్నారు. మీ శ్రమ వృథా పోదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించబోతోంది" అని వారిని ఉత్సాహపరిచారు. ఎమ్మెల్యే పర్యటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను కలిసి, పోలింగ్ సరళిపై ఆరా తీశారు. ప్రజలు అభివృద్ధికి, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా ఓటు వేస్తున్నారని, గెలుపు మనదేనని అభ్యర్థులకు భరోసా ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోదాడలో ఉదయం నుంచే ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ శ్రేణులు విజయం పట్ల ధీమా వ్యక్తం చేస్తుండగా, ఇతర పార్టీలు కూడా గెలుపు కోసం తీవ్రంగా శ్రమించాయి. భారీ ఎత్తున ఓటర్లు తరలిరావడంతో కోదాడ పట్టణం సందడిగా మారింది.

## కష్టపడే వారికి అండగా ఉంటాం:

వార్డుల్లో తిరుగుతూ ప్రతి కార్యకర్తను పేరుపేరునా పలకరిస్తూ ఆమె ఉత్సాహపరిచారు."ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి ముఖ్య నాయకుడికి, కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ కోసం నిజాయితీగా పని చేసే వారికి ఎప్పుడూ సముచిత గుర్తింపు ఉంటుంది. వారిని అన్ని విధాలా ఆదుకునే బాధ్యత నాది" అని ఆమె హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇచ్చిన ఈ భరోసాతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోత్కూర్ మున్సిపాలిటీలో 86.92% పోలింగ్ నమోదు

## 12 వార్డుల్లో ఉత్సాహంగా ఓటింగ్

## మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్

**మోత్కూర్ ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో మొత్తం 86.92 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోలింగ్ శాతం గణనీయంగా నమోదైందన్నారు. ఉదయం ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం వరకు ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, యువత, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొనడం




విశేషమన్నారు. సున్నిత ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యిందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రతా మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు కమిషనర్ సతీష్ కుమార్ వెల్లడించారు. నిర్ణీత తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు.

# యాప్ అడ్డం... యూరియా దొరకదు! టవర్ ఎక్కి రైతు నిరసన

## యూరియా కోసం ప్రాణాల పణం!... సెల్ టవర్ ఎక్కిన రైతు ఆవేదన





**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో బుధవారం ఉద్రిక్తతకు దారి తీసిన సంఘటన చోటుచేసుకుంది. యూరియా కట్టలు ఇవ్వడం లేదంటూ పట్టణానికి చెందిన ఆకుల శ్రీను బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రాంగణంలోని సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులునెలకొన్నాయి.స్థానికుల పోలీసులు వివరాల ప్రకారం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ విధానం కారణంగా రైతులకు అవసరమైన యూరియా బస్తాలు అందడం లేదని శ్రీను ఆరోపించాడు. సాగు సీజన్‌లో ఎరువు అత్యవసరమైన సమయంలో యాప్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎరువుల దుకాణాలకు వెళ్లినా "స్టాక్ లేదు" అంటూ వెనక్కి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.బీఎస్ఎన్ఎల్ కార్యాలయానికి చేరుకున్న శ్రీను ఒక్కసారిగా సెల్ టవర్ ఎక్కి కూర్చున్నాడు. "నాకు ఐదు యూరియా కట్టలు ఇప్పిస్తేనే కిందకు దిగుతా" అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ తన నిరసనను వ్యక్తం చేశాడు. టవర్‌పై నుంచి కిందికి చూస్తూ హెచ్చరికలు చేయడంతో అక్కడికి చేరుకున్న ప్రజల్లో ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని శ్రీనుతో చర్చలు జరిపారు. అతన్ని సమాధానపరచేందుకు ప్రయత్నించారు. యూరియా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సంఘటనతో కొద్దిసేపు కోదాడ పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున ప్రజలు అక్కడికి చేరుకోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకుని, గుమిగూడిన వారిని చెదరగొట్టారు.యూరియా సరఫరా విషయంలో నిజంగా సమస్యలున్నాయా? యాప్ విధానం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ జరపాల్సిన అవసరం ఉందని స్థానికులుఅభిప్రాయపడుతున్నారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటన మరోసారి రైతు సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో చూపించింది.

# ప్రశాంతంగా నందికొండ మున్సిపల్ పోలింగ్

## 12 వార్డుల్లో ముగిసిన ఎన్నికల ప్రక్రియ

## ఓటు వేసిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి కుటుంబం

## 59.70 శాతం ఓటింగ్ నమోదు

## కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడి

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీలో బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది, 12 వార్డుల పరిధిలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 59.70 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,వారి వెంట నల్గొండ జిల్లా ఎంపీ రఘువీర్ రెడ్డి,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఓటు వేశారు, ఎన్నికల నేపథ్యంలో నల్గొండ డిసిఆర్బి డీఎస్పీ రవి పర్యవేక్షణలో పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపట్టారు,ఉదయం 7 గంటలకే ఓటింగ్ ప్రారంభం కాగా,24 పోలింగ్ స్టేషన్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు






తీసుకున్నారు,మొత్తం 12 వార్డులకు గాను 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు,మున్సిపాలిటీ పట్టణ పరిధిలో మొత్తం ఓటర్లు13,521 ఉండగా అందులో 7,079 మహిళ ఓటర్లు ఉన్నారు, అందులో పురుషులు 6,441,ఇతరులు 01 ఉన్నారు,పోలైన ఓట్లు 8,069 (59.70%) శాతం పోలైనట్లు వెల్లడించారు,ఓటింగ్ ప్రక్రియను విజయవంతం చేసిన సిబ్బందిని, శాంతిభద్రతలను కాపాడిన పోలీసులను మున్సిపల్ యంత్రాంగం అభినందించింది



# సజావుగా సాగిన నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలు

**నేరేడుచర్ల,ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగింది.ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు సమర్థవంతమైన ఏర్పాట్లు చేశారు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన భద్రతా ఏర్పాట్లు,అవసరమైన సదుపాయాలు కల్పించడంతో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేశారు.వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.పోలింగ్ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి శాంతిభద్రతలు కాపాడారు. 13746 ఓటర్లకు గాను 10893 ఓట్లు పోలై 79.24 శాతం



పోలింగ్ నమోదైంది.స్థానిక ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన ఈ ఎన్నికలు ప్రజల రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబించాయి.మొత్తంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిశాయి.

# ఉత్సాహభరిత ఓటింగ్... 90.94% పోలింగ్ నమోదు







**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలో పోలింగ్ శాంతియుత వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. మొత్తం 15,827 మంది నమోదిత ఓటర్లలో 14,394 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 90.94 శాతం పోలింగ్ నమోదైంది. అధిక శాతం ఓటింగ్ నమోదవడం స్థానిక ప్రజలలో ఉన్న ప్రజాస్వామ్య చైతన్యాన్ని ప్రతిబింబిస్తోంది. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు కేంద్రాల వద్దకు తరలివచ్చారు. మహిళలు, యువతతో పాటు వృద్ధులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని కేంద్రాల వద్ద ఉదయం, సాయంత్రం సమయాల్లో స్వల్ప రద్దీ కనిపించినప్పటికీ, పోలింగ్ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా



పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, కూర్చోవడానికి సదుపాయాలు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. అధికారులు సజావుగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా, బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతున్నదానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.





# కోదాడలో ఓటు హక్కు వినియోగించిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి

**116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు... కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**

**'సన్న బియ్యం' గేమ్ చేంజర్... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయ సంకేతాలు**

**మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలోనే... అభివృద్ధి మా పార్టీతోనే సాధ్యం: మంత్రి ఉత్తమ్**

**రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ ఖాయం**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల వేళ కోదాడ పట్టణంలో రాజకీయ ఉత్సాహం ఉట్టిపడింది. పట్టణంలోని 14వ వార్డు, 34వ పోలింగ్ బూత్‌లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఓటు వేసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ వైపు నిలుస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న "సన్న బియ్యం" పథకం గేమ్ చేంజర్‌గా మారిందని, ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలే ఎన్నికల్లో తమకు విజయాన్ని తెస్తాయని స్పష్టం చేశారు. మాట్లాడుతూ, మరో ఎనిమిదేళ్లు పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యం. రెండేళ్ల పరిపాలనలోనే ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. మా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితమే ఈ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీగా మారుతుంది" అని అన్నారు.పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోవడానికి ఏమీ లేదని విమర్శించారు. ఆ కాలంలో అభివృద్ధి కంటే ప్రచారమే ఎక్కువైందని, ప్రజలు ఇప్పుడు ఆ విషయాన్ని గ్రహించారని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మనసులు గెలుచుకున్నాయని, ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలు ప్రజల తీర్పును మరోసారి స్పష్టంగా చూపిస్తాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోదాడలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ శ్రేణులు విజయం పట్ల ధీమా వ్యక్తం చేస్తుండగా, ఇతర పార్టీలు కూడా గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఎన్నికల ఫలితాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.



# సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

## ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రత

## ఎన్నికల నియమావళి అమలులో ఉంది - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించిన



సూర్యాపేట,కోదాడ,తిరుమలగిరి,హుజూర్నగర్,నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగాయి జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.ఎస్పి స్వయంగా మున్సిపాలిటీ కేంద్రాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు.ఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ముందస్తు ప్రణాళికతో భద్రత కల్పించింది అని ఎస్పి తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది.ముందస్తు ప్రణాళిక,నిఘా వ్యవస్థ,నిరంతర పర్యవేక్షణ,ఫ్లాగ్ మార్చ్‌లు,సున్నిత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలతో ఎన్నికలు శాంతియుతంగా సాగాయి.పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు,సీసీ కెమెరాల పర్యవేక్షణ,మొబైల్ పట్రోలింగ్,క్విక్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు ద్వారా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా చర్యలు తీసుకోవడం జరిగినది.ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియలేదు,ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కార్యక్రమం ఇంకా కొనసాగాల్సి ఉంది.అందువల్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులోనే ఉంటుంది,ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఓటు వజ్రాయుధం వంటిది

### తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు



**కోదాడ టౌన్,ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకుని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు కోరారు. బుధవారం కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తన సతీమణి శ్రీదేవితో కలిసి ఓటు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సన్నబియ్యం' పథకం పేదల ఆకలి తీరుస్తూ ఎంతో ఆదరణ పొందుతోందని ప్రశంసించారు. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో విజయతీరాలకు చేరుస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మొదటి ఓటు హక్కు వినియోగించుకున్న యువతి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని మరోసారి రుజువైంది.స్థానిక మున్సిపల్ పోలింగ్ కేంద్రంలో ఓ యువతి తన జీవితంలో తొలి ఓటును వినియోగించుకుని ప్రజాస్వామ్య పట్ల తన బాధ్యతను చాటుకుంది.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వెంటనే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఎన్నికల రోజున ఉదయం తొలి ఓటు వేయడం ఎంతో గర్వంగా అనిపించిందని జెర్రిపోతుల రమ్యశ్రీ పేర్కొంది.దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని యువతకు పిలుపునిచ్చింది.యువతలో రాజకీయ అవగాహన పెరుగుతుండటం ప్రజాస్వామ్యానికి శుభసూచికమని అధికారులు తెలిపారు.స్థానిక ప్రజలు యువతిని అభినందిస్తూ,బాధ్యతాయుత పౌరురాలిగా నిలిచిందని ప్రశంసించారు.ఎన్నికల ప్రక్రియలో యువత చురుకుగా పాల్గొనడం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# రాచకొండ మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

### దేవాలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లోని శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని దేవాలయం కార్యనిర్వాహక అధికారి చిట్టెడి వెంకట్రెడ్డి అన్నారు. బుధవారం దాచకొండ లో ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఈనెల 15 నుంచి 17 వరకు ఉత్సవాలు జాతర అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని భక్తులను కోరారు. భక్తులకు కావలసిన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ జగన్, దేవాలయం అర్చకుడు శరత్చంద్ర శర్మ, ఎండోమెంట్ సిబ్బంది చిలివేరు రాజు, భక్తులు మారయ్య, నరసింహ, యాదగిరి, రాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ సీనియర్ నాయకులు బాలయ్య మృతి పట్ల సంతాపం

రాజాపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి బుర్రకథ బాలయ్య బుధవారం ఉదయం మరణించాడు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాట్లాడు తూ బాలయ్య కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను కు ఆకర్షకులై పార్టీలో జిట్ట రామచంద్రారెడ్డి బద్దం నరసింహారెడ్డి చిగుర్ల మల్లయ్య వీరయ్య మూల బాలయ్య వీరితోపాటు మంగలి రాములు గొల్ల ఇస్తారు ఓరుగంటి బాలయ్య ల నాయకత్వంలో పోరాటంలో భాగస్వామ్యం అయ్యారన్నారు. సభలలో బుర్రకథ చెప్పుకుంటూ పోరాటం చేసిన నాయకుడు బాలయ్య అన్నారు. ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూల పోచయ్య బేగా పేట గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్ దేవి సత్తయ్య గుర్ర రాముల జిల్లా వెంకటయ్య జిల్లా బాలరాజు తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ బోయవాడ ఆదర్శ పోలింగ్ కేంద్రం ను పర్యవేక్షించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్






## ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ

**నల్గొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ. నల్లగొండ పట్టణం బోయవాడ లోని ఆదర్శ పోలింగ్ కేంద్రం ను పర్యవేక్షించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయా సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు లో ఉంది.పోలింగ్ కేంద్రాల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు అన్నారు .పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అన్నారు.సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో వద్ద రిజర్వ్ పోలీస్, సివిల్ పోలీసులు, స్ట్రైకింగ్ ఫోర్స్, ప్రత్యేక దళాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు




చేశారు.సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్, డ్రోన్ కెమెరాలు,వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది అన్నారు .ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రత్యేక పోలీస్ నిఘా కొనసాగుతుంది అన్నారు.ఓటర్లను ప్రభావితం లేదా బెదిరింపులకు గురి చేస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# పార్కింగ్ చేసిన డోజర్ మాయం

రాజాపేట, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) రాజపేట లోని ఒక పెట్రోల్ బంకులో పార్కింగ్ చేసిన డోజర్ (ట్రాక్టర్) మాయమైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చినది. రాజపేట మండలంలోని పాము కుంట గ్రామానికి చెందిన రఘుపతి దినకర్ అనే వ్యక్తి యొక్క ట్రాక్టర్( డోజర్) పెట్రోల్ బంకులో ఆదివారం రాత్రి పార్కింగ్ చేసి ఇంటికెళ్లాడు. తెల్లారి వచ్చి చూసే సరికి ట్రాక్టర్ మాయమైనది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు. పక్కన గ్రామంలో సిసి కెమెరాలు చెక్ చేయగా ద్విచక్ర వాహనం మీద వచ్చిన వ్యక్తి అర్ధరాత్రి మూడు గంటల తర్వాత బైక్ ను డోజర్ కు కట్టి తీసుకువెళ్లిన దృశ్యాలు కనపడినట్లు బాధితుడు తెలిపారు. పెట్రోల్ బంకులో సిసి కెమెరాలు సాంకేతిక లోపం వలన ఆ రోజు రాత్రి డేటా మొత్తం ఫెయిల్ అయినది. సోమవారం తెల్లవారుజామున మూడు నుంచి ఐదు గంటల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి ట్రాక్టర్ తీసుకెళ్లినట్లు గుర్తించి దొంగను పట్టుకునే పనిలో పోలీసులు ఉన్నారు.

# మాజీ జెడ్పి చైర్మన్ బొందుగుల వర్ధంతి కార్యక్రమం



**రాజాపేట, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ మదర్ డైరీ ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమశీ నిర్వహించారు. కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు అన్ని పార్టీల నాయకులు అభిమానులు జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని బొందుగుల నర్సింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీలకతీతంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అప్పులలో ఉన్న మదర్ డైరీ ని కోట్ల రూపాయల లాభాలకు తీసుకొచ్చి పార్టీ రైతులకు అనేక సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, మర్ల తదితరులున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి)**

:మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.బుధవారం స్థానిక కృష్ణానగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వార్డు నంబర్ 14,పోలింగ్ స్టేషన్ నంబర్ 49 వద్ద ఓటు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని,స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




# ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు



**చండూరు మున్సిపల్ పీఠం కాంగ్రెస్ దే: కోడి శ్రీనివాసులు**

**చండూరు ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి):**

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల భాగంగా బుధవారం రోజు డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు,కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు, కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరో వార్డులో అభ్యర్థిగా పోటీ చేసిన నేను భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని, అలాగే మిగతా వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసిన వారందరూ విజయం సాధిస్తారని, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవాసం చేసుకుంటుందని తెలిపారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే లు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో భాగంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి 21 వ, వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి 13వ వార్డులో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి



**పాలకీడు, ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో బుధవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కర్ల రాజేష్ కుటుంబనికీ న్యాయం జరగాలని కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ కు కారణమైన పోలీసులపై అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ కోదాడలో జరిగిన కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ ఘటనపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చాలా బాధ కరమని పోలీసులు ఏ తప్పు చేయకపోతే కర్ల రాజేష్ పోస్టు మార్టన్ రిపోర్ట్ ఎందుకు చూపడం లేదు? రాజేష్ ని చిత్రహింసలు పెట్టి లాకప్ డెత్ చేసిన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, పోస్టుమార్టం చేసింది లక్ష్మీకాంత్ రెడ్డి, ఫోటోగ్రాఫ్ చేసింది రామకృష్ణారెడ్డి ఇలా తప్పులు మీద తప్పులు చేస్తూ దళిత యువకున్ని పొట్టన పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటన జరగకుండా పోలీసుల పైన, అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని మండిపడ్డారు. కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ లో అనేక సాక్షాధారాలు ఉన్న నిందితుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కాపాడుతున్నారని బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సిపిఎం లీడర్లు, బిజెపి నాయకులు, మహిళలు ఎమ్మార్పీఎస్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# 50వ సారి రక్త దానం చేసి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు.. సిఐ నాగమల్లు

**నూతనకల్.. ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**



ప్రజాసేవలో ముందుండే పోలీసు అధికారులు సమాజానికి మార్గదర్శకులు అవుతుంటారు. అలాంటి అరుదైన ఉదాహరణగా నిలిచారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) నాగమల్లు. ఆయన 50వ సారి రక్తదానం చేసి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. సమాజంలో రక్తదానంపై అవగాహన పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్న సిఐ నాగమల్లు, తన సేవా భావంతో ఇప్పటికే అనేక మందికి ప్రాణదాతగా మారారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు సకాలంలో సహాయం అందేలా ఆయన తరచూ రక్తదానం చేస్తూ ఇతరులను కూడా ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి,అని పిలుపునిచ్చారు. ఆయన సేవాభావాన్ని స్థానిక ప్రజలు, సహచరులు అభినందించారు. సిఐ నాగమల్లు చేసిన ఈ గొప్ప కార్యం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సమాజంలో మరింత మంది రక్తదానానికి ముందుకు రావాలని పలువురు ఆకాంక్షించారు.

# అమెరికా ప్రయాణం వాయిదా.. ఓటు హక్కుపై మక్కువ!

**- ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కుమారుడు చంద్రవదన్**

**- - దేశ పౌరుడిగా ఓటు వేయడమే ప్రథమ కర్తవ్యం: సామినేని చంద్రవదన్**

**కోదాడ రూరల్ , ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి ):**



మున్సిపల్ ఎన్నికల వేళ ఓటు హక్కు విలువను చాటిచెబుతూ కోదాడ మాజీ పురపాలక చైర్‌పర్సన్ సామినేని ప్రమీల కుమారుడు సామినేని చంద్రవదన్ అందరికీ ఆదర్శంగా నిలిచారు. విదేశీ ప్రయాణం కంటే దేశ పౌరుడిగా తన బాధ్యతను నెరవేర్చడమే ముఖ్యమని భావించి ఆయన తీసుకున్న నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశమైంది. అమెరికా వెళ్లవలసిన తన ముఖ్యమైన ప్రయాణాన్ని కేవలం మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం ఆయన వాయిదా వేసుకున్నారు. బుధవారం తమ్మరలోని 4వ వార్డు పోలింగ్ కేంద్రంలో చంద్రవదన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. మన పట్టణ అభివృద్ధిని, భవిష్యత్తును నిర్ణయించే అధికారం ఓటు ద్వారానే వస్తుంది. విదేశీ ప్రయాణం కంటే దేశ పౌరుడిగా ఓటు వేయడమే నాకు అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం" అని పేర్కొన్నారు. ప్రవాస భారతీయులు సైతం దేశం పట్ల చూపిస్తున్న ఈ మక్కువను చూసి స్థానికులు మరియు కాంగ్రెస్ శ్రేణులు చంద్రవదన్‌ను అభినందించారు.

# ఉద్రిక్తతల నడుమ ముగిసిన మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలు

**పోలైన 72,036 ఓట్లు**

**77.44 శాతం ఓటింగ్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ లో బుధవారం జరిగిన ఖండిస్తున్నాం పోలింగ్ ప్రక్రియ ఉద్రిక్తత పరిస్థితుల మధ్య ముగిశాయి. 48 వార్డులు ఉన్న మిర్యాలగూడ పట్టణంలో 93,020 ఓటర్లు ఉండగా 72,036 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 77.44 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో 2020లో జరిగిన ఎన్నికల్లో 79.31 శాతం పోల్ కాగా ఈసారి ఓటింగ్ శాతం తగ్గింది. కాగా సాయంత్రం వరకు ప్రశాంతంగా కొనసాగిన ఓటింగ్ ప్రక్రియ ఆ





తర్వాత ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. 20వ వార్డులో దొంగ ఓట్లు వేస్తున్నారంటూ మహిళా ఓటర్లను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో, కాంగ్రెస్ బిఆర్ఎస్ వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటు చేసుకున్నాయి. 32 వ, వార్డు లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుని, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 29 వ వార్డులో కాంగ్రెస్, బి ఆర్ఎస్, సిపిఎం వర్గాల నాయకులు కార్యకర్తలు ఘర్షణలకుపాల్పడడంతో మిత్రపక్షాల కార్యకర్తలకు చెందిన పలువురు గాయాలపాలు కావడం తో ఏరియా ఆసుపత్రి కి తరలించారు. అనంతరం ఇరువర్గాలు ఆసుపత్రి వద్దకు చేరుకోవడం తో తిరిగి ఘర్షణ చెలరేగి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు.



# జిల్లాలో మున్సిపల్ పోలింగ్ ప్రశాంతం

**అన్ని గదుల నుండి వెబ్ క్యాస్టింగ్ ఉండేలా చూడాలి**

**దివ్యాంగ ఓటర్లు కు వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి**

**పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతించకూడదు**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్**

నల్లగొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిది)

ముస్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని 6 మున్సిపల్టీలలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగు తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఓటర్ల కు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ సరళిని పరిశీలించారు. అన్ని గదులనుండి వెబ్ క్యాస్టింగ్ ఉండేలా చూడాలని, అన్ని




పోలింగ్ కేంద్రాలలో ప్రథమ అందించేందుకు మెడికల్ టీంలు గేట్ సమీపంలో ఏర్పాటు చేయాలని, దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం సమీపంలో వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతించకూడదని, ఓటర్లు ఎన్నికల సంఘం అనుమ తించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపించిన వెంటనే లోపలికి అనుమతించాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బోయవాడ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్లతో మాట్లాడారు. సౌకర్యాలు, ఇబ్బందులపై ఆరాతీశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం 7గంటల నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కునేందుకు క్యూలైన్లలో నిలుచున్నారని, పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిశీదని తెలిపారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు అవగాహన కల్పించడం వల్ల ఈ విడత ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేందుకు అవకాశం ఉందన్నారు .ఓటర్లకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని, మహిళ, పురుష



ఓటర్లకు వేరువేరుగా క్యూలైన్ల ఏర్పాటు,తాగునీరు, టెంట్,కుర్చీలు, దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్లు, హెల్ప్ డెస్కుఏర్పాటు చేశామని, ప్రత్యేకించి వార్డ్ ఆఫీసర్లను కూడా నియమించామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారని, ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సమస్యలపై కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 180042 51442 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని, పోలింగ్ సిబ్బంది సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ , దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల,చండూరు మున్సిపాలిటీలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు జి. రమేష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివా స్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చింతలపాలెం, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): గుడిమల్కాపురం సబ్‌స్టేషన్ పరిధిలో సోలార్ 11 కేవీ కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా చింతలపాలెం గ్రామంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అదే విధంగా మిగతా అన్ని ఫీడర్స్ కు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. సోలార్ లైన్ల పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చింతలపాలెం విద్యుత్ ఏఈ సైదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి



నల్గొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని నలంద ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లోని తమ ఓటు హక్కు ను వినియోగించుకున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆర్బీహెచ్‌వీ, క్రిస్ట్ స్కూల్ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రతాచర్యలు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం కల్పించిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

**29వ, వార్డులో ఘర్షణ**

## కాంగ్రెస్ వర్గీయుల దాడిలో ముగ్గురికి గాయాలు





మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని 29 వ, వార్డులో పోలింగ్ సందర్భంగా జరిగిన ఘర్షణలు కాంగ్రెస్, మిత్రపక్షాలు (బిఆర్ఎస్, సీపీఎం) వాగ్వివాదం జరిగి ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు బాహబాహికి దిగటంతో కాంగ్రెస్ నాయకుల దాడిలో మిత్రపక్షాలకు చెందిన షేక్ మస్తాన్, బడే మియా(చోటు), షేక్ జమీన్ లు తీవ్ర గాయాల పాలయ్యారు. వారిని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి జావీద్ ఆధ్వర్యంలో ఆయన వర్గీయులు చికిత్స కోసం ఆస్పత్రి వద్దకు చేరుకొనగా అదే సమయానికి క్షతగాత్రులను పరామర్శించేందుకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు సిద్ధార్థ మరికొందరు నాయకులు అక్కడికి చేరుకోవడంతో తిరిగి ఘర్షణ చెలరేగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇరువు వర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం, ఘర్షణ చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు భారీ ఎత్తున అక్కడికి చేరుకొని లాఠీలు ఝులిపించి ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు. గాయపడిన వారిలో జమీన్, మస్తాన్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఇరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

